విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

మంగళవారం 7 అక్టోబరు, 2025 — 4 పేజీలు

స్వచ్ఛ గ్రామపంచాయతీగా కరటంపాడు

విశాలాంధ్ర-ఆత్మకూరు : స్వచ్ఛ ఆంధ్రా గ్రామపంచాయతీలుగా నెల్లూరు జిల్లాలో ఐదు గ్రామాలు ఎంపికయ్యాయి. వాటిలో ఆత్మకూరు మండలం కరటంపాడు, మర్రిపాడు మండలం బూదవాడ, సంగం, వింజమూరు, ఉలవపాడు మండల కేంద్రాలు స్వచ్ఛఆంధ్ర గ్రామ పంచాయతీలుగా ఎంపిక అయ్యాయి. కరటంపాడు గ్రామ పంచాయతీ సెక్రెటరీ షేక్ షఫీ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ద్వారా ఈ అవార్డును అందుకోవడం జరిగింది. గ్రామంలోని అన్ని విభాగాలలో ప్రథమంగా నిలిచిన కరటంపాడు గ్రామానికి అవార్డు రావడం పట్ల గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పంచాయతీ సెక్రెటరీ మరియు వారి సిబ్బంది కి శుభాకాంక్షలు తెలియజేశారు.

మార్కెట్ వ్యాపారస్తులకు అండగా ఉంటాం

: మంత్రినారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అగ్ని ప్రమాదానికి గురైన నెల్లూరు సంతపేట పాత దుస్తుల మార్కెట్ ను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పరిశీలించారు.. దుకాణదారుల బాధితులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. నేనున్నానంటూ వ్యాపారస్తులకు మంత్రి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు మార్కెట్లో అగ్నిప్రమాద విషయం తెలియగానే అందరిని అప్రమత్తం చేశానని తెలిపారు. వ్యాపారులకు అండగా ఉంటానని వారికి ధైర్యం చెప్పానని... ప్రమాదానికి గురైన షాపులను ఆయన పరిశీలించినట్లు చెప్పారు.. వచ్చే సోమవారంలోపు రెన్యువేషన్ పనులను పూర్తి చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశాలు జారీ చేశారు.. బాధితులకు చెప్పిన విధంగా నష్టపరిహారం త్వరలోనే అందజేస్తామని మంత్రి తెలిపారు. 2014లో సంతపేట మార్కెట్ ను అభివృద్ధికి శ్రీకారం చుట్టామని అయితే 90 శాతం పనులు కూడా పూర్తి చేసామని చెప్పారు.. గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో ప్రారంభించలేదని మండిపడ్డారు.. మార్కెట్ వ్యాపారస్తులందరికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు

2లో

ప్రజల భాగస్వామ్యంతోనే అవార్డులు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని ప్రజలందరి భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో 2025 స్వచ్ఛత అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజన్ 2047 లో భాగంగా స్వచ్ఛంద కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ముఖ్యమంత్రి పది సూత్రాల కార్యక్రమం నిర్దేశించారన్నారు. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు అయితేనే తమ తమ పరిసరాలు పరిశుభ్రంగా మారతాయని వివరించారు. గ్రామస్థాయి నుండి వివిధ వర్గాల వారికి స్వచ్ఛత అవార్డులు ప్రకటించడం సంతోషదాయకమని వారి స్ఫూర్తితో మిగతావారు సైతం స్వచ్ఛత కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్నారు. తమ తమ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలనే తలంపు ప్రతి ఒక్కరిలో ఉన్నప్పుడే ఇటువంటి కార్యక్రమాలు విజయవంతమవుతాయన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనంఅరుణమ్మ మాట్లాడుతూ ప్రజలందరి భాగస్వామ్యంతో స్వచ్ఛంద కార్యక్రమంలో జిల్లాను రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమవ్వాలని కోరారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల కృషితోనే పట్టణాలు పరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ దృష్ట్యా పరిసరాల పరిశుభ్రతకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ముఖ్యమంత్రి సైతం

2

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

నెల్లూరులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వై ఎస్ ఆర్ సి పి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని హెూటల్ డిఆర్ ఉత్తమ సమావేశ మందిరంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు విద్యార్థి యువజన సంఘాల నాయకులు వివిధ ప్రజా సంఘాలు పేరెంట్స్ అసోసియేషన్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం వి రమణయ్య వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర ఇన్చార్జి ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మరో ఎమ్మెల్సీ మేరిగా మురళి విద్యార్థి సంఘ నాయకులు వైఎస్ఆర్సిపి విద్యార్థి సంఘ నాయకులు అభిషేక్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ పిడిఎస్యునాయకులు సునీల్, షారుక్, ఓరు హక్కుల సంఘం నాయకుడు వెంకటేశ్వర్లు ఎల్లంకి వైయస్ఆర్ సీపీ నాయకులు లక్ష్మీ సునంద, మోవిళ్ల గౌరీ, కోటేశ్వర్ రెడ్డి, లతోపాటు పలువురు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు విద్యార్థులు రిటైర్డ్ ఉపాధ్యాయులు లెక్చరర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో 17 మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో ఐదు కాలేజీలు నిర్మాణం పూర్తయి అడ్మిషన్లు కూడా ప్రారంభం అయినవి అయితే కూటమి ప్రభుత్వం ఆ కాలేజీలను మిగిలిన 17 కాలేజీలను పిపిపి ప్రైవేటు పరం చేయటం సరికాదన్నారు. ఈరోజు సామాన్య మధ్యతరగతి ప్రజలు మెడికల్ కాలేజీలో సీటు కావాలంటే కోట్లాది రూపాయలు వెచ్చించవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రైవేటీకరణకు నిరసనగా అన్ని రాజకీయ పక్షాలను విద్యార్థి యువజన మహిళా సంఘాలతో పెద్ద ఎత్తున పోరాటం చేసి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని చేపట్టడం జరుగుతుందని తద్వారా రాష్ట్రంలో ప్రైవేటు మెడికల్ కాలేజీలు లేకుండా ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. మెడికల్ కాలేజీల ద్వారా గతంలో ఉన్న 2,360 సీట్లకు అదనంగా 2550 సీట్ల చేర్చడంతో, వాటి ద్వారా రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులు వైద్య విద్యను అందుకునే పరిస్థితి ఏర్పడింది. కూటమి పాలకులు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలందరూ నిరసిస్తున్నారు.- కోవిడ్ లాంటి విపత్తు పరిస్థితులలో ప్రభుత్వ వైద్యశాలలు పనిచేయడం కారణంగా చాలామంది పేదలు తమ ప్రాణాలను కాపాడుకున్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించడంతోపాటు, పేదలకు వైద్యాన్ని అందించాలనే దృక్పథంతో గత ప్రభుత్వం రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలను తీసుకొని వచ్చారు. తెచ్చిన మెడికల్ కాలేజీలను అమ్ముకొని సొమ్ము చేసుకోవడమే

2లో

అంగన్వాడీలను పరిశీలించిన నీతి అయోగ్

విశాలాంధ్ర- ముత్తుకూరు ఇందుకూరు పేట ప్రాజెక్టు పరిధిలోని ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న కార్యక్రమాలు తెలుసుకునేందుకు బృందం సోమవారం పర్యటించారు. మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సక్షం అంగన్వాడి పోషణ 2.0 పథకాల అమలు గురించి సర్వే నిర్వహించడానికి నీతి ఆయోగ్ నుండి ప్రత్యేక బృందం ఇందుకూరు పేట ప్రాజెక్ట్ నందు పర్యటించారు, దీనిలో భాగంగా ప్రాజెక్ట్ పరిధిలోగల తోటపల్లి గూడూరు మండలంలోని పాపిరెడ్డిపాళెం, నరుకూరు ఎస్టి, ముత్తుకూరు మండలం లోని కృష్ణపట్నం దళితవాడఅంగన్వాడీ కేంద్రాలని బృంద సభ్యులు సందర్శించి అంగన్వాడీ కేంద్రాల శుభ్రత, కనీస వసతులు అయిన డ్రింకింగ్ వాటర్, టాయిలెట్ సౌకర్యం, పిల్లలకి ఆదుకోవడానికి ఆట స్థలం, ఆట వస్తువులు ఉన్నాయా లేవా అని పరిశీలించారు,అలానే అంగన్వాడీ కేంద్రం యొక్క భవన పరిస్థితి ని కూడా పరిశీలించారు. రిజిస్టర్ లు, గ్రోత్ మానిటరింగ్ పరికరాలని తనిఖీ చేసారు, సంబంధిత అంగన్వాడీ కేంద్రాలలో నమోదు కాబడిన లబ్ధిదారుల ను గృహ సందర్శనలు చేసి వారికీ అంగన్వాడీ కేంద్రాల ద్వారా సకాలంలో పోషకాహార పంపిణీ జరుగుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు, ప్రీ స్కూల్కి వచ్చే పిల్లలకి అంగన్వాడీ కేంద్రంలో గుడ్డు, పాలు, ఉడకబెట్టిన కోడిగుడ్డు అందుతున్నాయా లేదా అని వారి తల్లి తండ్రుల నుండి సమాచారం సేకరించారు. అలానే పిల్లల యొక్క ఎత్తులు, బరువులు తూచి కార్యకర్త పోషణ ట్రాకర్ నందు ఎంట్రీ చేసిన బరువులు, ఎత్తులు చెక్ చేసారు, అలానే ప్రతి నెలా అంగన్వాడీ కేంద్రాలలో కమ్యూనిటి ఈవెంట్స్ జరుపుతున్నారా లేదా అనే వివరాలని లబ్ధిదారులని అడిగి తెలుసుకున్నారు,అంగన్వాడీ కేంద్రాలలో ఈ సి సి ఈకార్యక్రమాలు ఎలా నిర్వహిస్తున్నారని అంగన్వాడీ కార్యకర్త లని అడిగారు, యాప్ లలో లబ్ధిదారుల నమోదు ఫేస్ కాప్చరింగ్ వంటి పనులలో అంగన్వాడీ కార్యకర్తకి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట ప్రాజెక్ట్ %జణూా% కె .లక్ష్మి దేవి, సెక్టార్ సూపర్వైజర్ లు లలితాంబ, అమ్మన్నమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య సిబ్బందికి అవగాహనా సదస్సు

విశాలాంధ్ర– కలువాయి: మండల కేంద్రమైన కలువాయి పశు వైద్యశాల నందు కలువాయి, చేజర్ల మండలాల పశువైద్య సిబ్బందికి సోమవారం ఏడి గురు జయంతి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎఫ్ఎండి వ్యాక్సిన్, గోకులం షెడ్లు, పశుగ్రాసాలు మీద సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, కృష్ణమోహన్, కృష్ణ ప్రసాద్, రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వెలగని వీధి దీపాలు పట్టించుకోని పాలకులు

విశాలాంధ్ర– బిట్రగుంట : బోగోలు మేజర్ పంచాయతీ పరిధిలోని కప్పరాళ్ళ తిప్ప జాతీయ రహదారి కూడలి వద్ద నుండి విశ్వనాథరావుపేట వరకు బ్రాహ్మణ కాక రోడ్డుకు ఏర్పాటు చేసి ఉన్న వీధి దీపాలు నెలలు తరబడి వెలగడం లేదు. దాంతో రోడ్డుపై రాకపోకలు సాగించే వాహన చోదకులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో రోడ్డుపై నడిచి రావాలంటే ఎక్కడ విష సర్పాలు వాహనాల బారిన పడవలసి వస్తుందోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గత ఎంతో కాలంగా పంచాయితీ పాలకులు వీధి దీపాలపై దృష్టి సారించడం లేదు సంబంధిత అధికారులు తక్షణం స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని విశ్వనాథరావుపేట బోగోలు గ్రామ ప్రజలు కోరుతున్నారు

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర–కావలి: దైవ సేవకులకు, నిరుపేదలకు అండగా నిలుస్తున్న పీటర్ పాల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, అధినేత దేవరకొండ సుధీర్ బాబు తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. తన కుమారుడు ప్రీతమ్ పాల్ , మేనల్లుడు రాహుల్ పాల్ ల జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం పీటర్ పాల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 500 మంది దైవ సేవకులకు ,పేదలకు అన్నదానం పీటర్ పాల్ మినిస్ట్రీస్ చర్చి ప్రాంగణంలో జరిగింది.

నిరుపేదలకు ఉచిత సేవలు

కాగా, పీటర్ పాల్ మినిస్ట్రీస్ అధినేత దేవరకొండ సుధీర్ బాబు నిత్యం సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరవుతున్నారు. వెంగళరావు నగర్‌లో ఇప్పటికే నిరుపేదలకు ఉచితంగా మందులు, వైద్యం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మినిస్ట్రీస్ కన్వీనర్ ట్రాక్టర్ పాల్ పీటర్ పాల్ కోఆర్డినేటర్ అడ్వకేట్ శివప్రసాద్ రెడ్డి గిరి సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు దావీదు జిల్లా అధ్యక్షులు పాలకీర్తి రవి టిడిపి 19వ వార్డు ఇంచార్జ్ ఏగూరి చంద్రశేఖర్, ఏగూరి జగన్, 18వ వార్డు ఇంచార్జ్ శానం హరి, కృష్ణ 18 వ వార్డు టిడిపి నాయకులు 19వ వార్డు టిడిపి నాయకులు వైసీపీ నాయకులు కలికి రాజేంద్రరెడ్డి టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ సయ్యద్ మస్తాన్ దైవ సేవకులు పేదలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర–ముత్తుకూరు: చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం జీడి నెల్లూరు మండలం దేవళంపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన అగ్రవర్ణ గృహంకార శక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని దళిత సంఘాల నేతలు సోమవారం రాత్రి మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి భారతరత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన అగర్వాల్ చేసి వారిపై తక్షణం చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకొని మరో మారు ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో జరగకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సర్వేపల్లి నియోజకవర్గం కార్యదర్శి తుంగ ఏడుకొండలు, వైసీపీకి చెందిన సర్వేపల్లి నియోజకవర్గం ఎస్సీ సామాజిక వర్గం అధ్యక్షులు పాముల శ్రీనివాసులు, వైసిపి దళిత నాయకులు అడపాల ఏడుకొండలు, పర్రి సుబ్రహ్మణ్యం, పంది చార్లెస్ , సుబ్బరాయుడు టీపల పూడి, సుధీర్, అల్లంపాటి, దువ్వూరు హరికృష్ణ, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పై ఎమ్మార్వోకి వినతి :సిపిఐ

విశాలాంధ్ర–నెల్లూరు: అనంతసాగరం మండల పరిధిలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆధ్వర్యంలోయం ఆర్ఓ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ నాయకులు జంగం నాగరాజు, కొండయ్య, రమణయ్య, అర్జీదారులు పాల్గొన్నారు.

అర్జీదారుల సంతృప్తే ప్రధాన లక్ష్యం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : అర్జీదారులు సంతృప్తిచెందేలా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పట్ల జాప్యం లేకుండా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. ఏ శాఖ పరిధిలో కూడా అర్జీలు పెండింగ్‌లో ఉండకూ డదన్నారు. ప్రతిరోజూతమ లాగిన్‌లలో అర్జీలను స్టేటస్ పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేక పోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే అవార్డులు: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే గ్రామాలు పట్టణాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మన ఊరిని మన ప్రాంతాన్ని ప్రేమించినప్పుడే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే అభిప్రాయం కలుగుతుందన్నారు. కష్టపడి పని చేసే వారికి ఇటువంటి అవార్డులతో గుర్తించినప్పుడే మరింత ద్విగుణీకృతమైన ఉత్సాహంతో పనిచేస్తారన్నారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డిమాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా ఉద్యమ స్ఫూర్తితో పనిచేసినప్పుడే ఫలితాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, డిపిఓ శ్రీధర్ రెడ్డి, డీఈవో బాలాజీ రావు, డిఆర్డిఏ పిడి నాగరాజ కుమారి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ విజయ భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

(మొదటి పేజీ తరువాయి) లక్ష్యంగా చంద్రబాబు ప్రవర్తించడం హేయమైన చర్య.రాష్ట్రంలోని ప్రజలు, విద్యావేత్తలు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలని పోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నారని ఇప్పటికైనా రాష్ట్రంలోని పాలకులు వెంటనే మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించారు ఇది పోరాటానికి నాంది మాత్రమేనని భవిష్యత్తులో మరింత పోరాటానికి ఈ సమావేశం స్ఫూర్తిగా పనిచేయడం జరుగుతుందని వారు అన్నారు.

మార్కెట్ వ్యాపారస్తులకు అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి) సుబ్బారాయు, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కప్పిర శ్రీనివాసులు ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ మాజీ జెడ్పిటిసి విజేతారెడ్డి నగర అధ్యక్షుడు మామిడాల మధు, నగర మహిళా అధ్యక్షులు కపిర రేవతి, కార్పొరేటర్లు ,డివిజన్ ప్రెసిడెంట్లు ,టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఆఫీసర్లు రిలేదీక్షలకు ఏపీ హంస మద్దతు

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు చేస్తున్న రిలేదీక్షలకు (ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) ఏపీ హంస మద్దతు తెలియజేయడం జరిగింది. పీహెచ్సీ డాక్టర్ల సమ్మెను ఉద్దేశించి ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలందిస్తున్న మెడికల్ ఆఫీసర్లకు 20, 25 సంవత్సరాలుగా పదోన్నతులు లేక మెడికల్ ఆఫీసర్లు గానే రిటైర్డ్ అవుతున్నారని, మెడికల్ ఆఫీసర్లకు టైంబౌండ్ ప్రమోషన్లు కల్పించాలని ప్రతి నియోజకవర్గానికి ఒక సివిల్ సర్జన్‌ని, ప్రతి నాలుగు లేదా ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మోనిటరింగ్ చేసేందుకు ఒక డిప్యూటీ సివిల్ సర్జన్ లేదా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓలను నియోజకవర్గ పరిధిలో ఇద్దరు ఉండే విధంగా పోస్టు సాంక్షన్ చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ అమరేంద్రనాథ్ రెడ్డి జిల్లా సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాసులు జిల్లా ట్రెజరర్ డాక్టర్ రవీంద్ర, జేఏసీ నాయకులు డాక్టర్ సురేంద్ర డాక్టర్ శ్రావణి డాక్టర్ బాలచంద్ర, డాక్టర్ సాయి ప్రియాంక డాక్టర్ శ్రావణి డాక్టర్ హిమదీప్తి గార్లకు మరియు ఇతర మెడికల్ ఆఫీసర్లకు ఏపీ హంస నాయకత్వం సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ హంస జిల్లా జనరల్ సెక్రెటరీ కమల్ కిరణ్, జిల్లా ట్రెజరర్ శేషగిరిరావు పబ్లిసిటీ సెక్రెటరీ మాజార్, జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య,మురళి, నాగరాజు వరప్రసాద్ సిటీ అధ్యక్షులు గౌస్ బాషా, సిటీ సెక్రెటరీ మంజరి రూరల్ అధ్యక్షులు జి సుధాకర్ రెడ్డి, జిల్లా తాలూకా నాయకులు లక్ష్మీనరసయ్య లక్ష్మీకాంతమ్మ వింధ్యావళి రిహానీ ఉమా తదితరులు పాల్గొన్నారు

ఐటీడీఏ కార్యాలయంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

- యానాది సంక్షేమ సంఘం

విశాలాంధ్ర బ్యూరో –నెల్లూరు :నెల్లూరు లోని ఐటిడిఏ కార్యాలయంలో యానాదుల కోసం అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేయండి యానాదుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయండని కలెక్టర్కి యానాదుల సంక్షేమ సంఘం వినతిపత్రం అందించారు. నెల్లూరు ఐటీడీఏ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, ప్రకాశం, బాపట్ల జిల్లా లు ఉన్నాయి. 6 లక్షల 30వేల మంది గిరిజనులు ఈ పరిధిలో ఉన్నారు. వీరంతా వివిధ పనుల నిమిత్తం నెల్లూరు లోని కార్యాలయానికి వస్తూ ఉంటారు.కార్యాలయ ప్రాంతంలో భోజన వసతి, సరైన హోటల్స్ లేవు.ఈ నేపథ్యంలో అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ని కోరగా సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి రమేష్, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, యువజన నాయకులు పొట్టేళ్ళ నాగరాజు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్ బెంచ్-1 విజయవాడలో

F.A. No. 311 / 2025 Against CC. No. 85/2022

(నెల్లూరు జిల్లా వినియోగదారుల ఫోరమ్ నెల్లూరు వారి ఫైలు)

బిట్వీన్:

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, రిప్ బై ఇట్స్ డివిజనల్ మేనేజర్, బృందావనం, నెల్లూరు సిటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. ...అప్పీలెంట్

మరియు

షేక్ బషీర్ జాన్ వగైరా ...రెస్పాండెంట్స్

టు,

ఆర్–1: షేక్ బషీర్ జాన్, భర్త. షేక్ మస్తాన్ షరీఫ్, నివాసం: వెంగళరావు నగర్, వేదాయపాలెం, నెల్లూరు రూరల్(మం), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్–2: మైలపల్లి పుష్పక్, తండ్రి. నాగూర్ స్వామి, నివాసము : అయ్యప్ప స్వామి గుడి దగ్గర, 3వ లైను, జ్యోతి నగర్, నెల్లూరు సిటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పైనెంబరు అప్పీలు పిటీషన్‌లో రెస్పాండెంట్స్ అయిన మీకు పైస్టేట్ కమీషన్ వారి ద్వారా, నోటీసులు పంపిననూ మీకు ముట్టనందున మీకు ఈపేపర్ ప్రకటన ద్వారా నోటీసులు చేయవలసినదిగా స్టేట్‌కమీషన్ వారు అర్డరువేస్తూ **ది.27-10-2025**కి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా రోజు ఉ॥గం॥ **10-30ని॥లకు** మీరు స్వయంగాగాని లేక మీ అడ్వకేటు ద్వారా గాని పై స్టేట్ కమీషన్ వారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది. 27-10-2025.

గుడి శ్రీనివాసు, అప్పిలెంట్ తరపు న్యాయవాది

డోర్.నెం.313, నిశ్శంకరరావు వీధి, కొత్తపేట, గుంటూరు.సెల్: 9849275973

పొదుపు సంఘాలకు సమావేశాలు:ఏపిఎం

విశాలాంధ్ర - పొదలకూరు: మహిళా సంఘాల సమావేశాలను ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా జియో ఫెన్సింగ్ ద్వారా మ్యాప్ చేసి ఈ నెల నుంచి లైవ్ మీటింగ్స్ నిర్వహిస్తామని, ఇందుకుగాను అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని పొదలకూరు ఏపిఎం పి. చిన్నయ్య తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లోని పొదుపు గ్రూపులకు లైవ్ మీటింగ్స్ గ్రామాల్లోనే జరుగుతాయనన్నారు. పొదలకూరు మండలంలో 1476 పొదుపు సంఘాలు ఉన్నాయని, 15 వేల 325 మంది సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. ప్రధానంగా జీవనోపాధి పై దృష్టి పెట్టామని చెప్పారు. సర్ఫ్ సీఈఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఆర్థిక సంవత్సరంలో అర్హత కలిగిన అన్ని సంఘాలకు ఎం సి పి ద్వారా లైవ్ స్టాక్ అందిస్తామన్నారు. లైవ్ స్టాక్ కావాలనే సభ్యులకు బ్యాంకు ద్వారా రుణం ఇప్పించి గ్రౌండ్ చేస్తామని ఆయన వివరించారు.

ఉలవపాడులో ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఉలవపాడు : ఎంఎల్ సీ లేళ్ల అప్పి రెడ్డి జన్మదిన వేడుకలు వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కేశవరపు జాలి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అప్పి రెడ్డి స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అప్పి రెడ్డి జన్మదిన సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు జాలిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ధనకోటి, మాజీ జడ్పిటిసి కోటిలింగం, కరేడు గ్రామ అధ్యక్షుడు సీతారామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సుందరమ్మ, వెంకట రమణయ్య, మేకపోయిన చెంచయ్య, నల్లపరెడ్డి సుధాకర్ రెడ్డి, కరేటి కోటేశ్వరరావు, నాంచార్లు వివిధ గ్రామాల నుంచి అభిమాన నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా పరిపూర్ణ బ్రహ్మానంద స్వామి వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు మండలం బిరద వోలు చెర్లోపల్లి గ్రామంలో సోమవారం అఖండ పరిపూర్ణ బ్రహ్మానంద స్వామి వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం మేలుకొలుపు ,సుప్రభాతం, నగర సంకీర్తన, గీతా పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో హోమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ,పల్లకి సేవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. విరువూరు శుకాశ్రమ పీఠాధిపతులు మార్కండేయానందగిరి స్వామి పర్యవేక్షణలో ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పూలే దంపతుల విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర:- మనుబోలు : మనుబోలు బైపాస్ కూడలి వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే విగ్రహం ఏర్పాటుకు స్థలం చూపించాలని తహసిల్దార్ రమాదేవికి బీసీ ఐక్యవేదిక సోమవారం వినతిపత్రంను అందజేసింది. ఇటీవల బీసీల మండల స్థాయి ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఇందులో పూలే దంపతుల విగ్రహం ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇందులో భాగంగా బీసీ ఐక్య వేదిక తహసిల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేసి కోరారు. డిప్యూటీ ఎంపీడీవో గరుడయ్యను కలిసి విగ్రహాలు ఏర్పాటు గురించి అర్జీని అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చల్లగిరి ప్రసాద్, జితేంద్ర, మహేష్ ,ఉడతాహరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పడి పశువుల కాపరి మృతి

విశాలాంధ్ర-బిట్రగుంట:: బోగోలు మండలంలోని పాత బిట్రగుంటలో ఆదివారం సాయంత్రంపొలాలలో పశువులు కాస్తున్న నాయని రామచంద్రయ్య(40) పిడుగు పడడంతోఅక్కడికక్కడే మృతి చెందాడు. సోమవారంమృత దేహాన్నిగుర్తించిన కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిట్రగుంట పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు అని ఉద్యోగ సంఘాలు ఐక్యవేదికగా ఏర్పడ సోమవారం మధ్యాహ్నం జిల్లా కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. చెన్నై లో 13 మంది బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులను సస్పెండ్ చేయటాన్ని వారి ఇంక్రిమెంట్లను కట్ చేయటాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా సోమవారం నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా నెల్లూరులో కూడా నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఉద్యోగ సంఘ నాయకులు తెలిపారు ముఖ్యంగా చెన్నైలో ఇటీవలసీజీమ్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఉద్యోగులు ఉద్యోగ సంఘం నాయకులు తమ కోడలు చెప్పుకునేందుకు వెళ్లగా వారిపై సస్పెన్షన్ వేటు వారికి రావలసిన ఇంక్రిమెంట్లను కట్ చేస్తూ తన ఇష్టానుసారంగా ఉద్యోగులపై దాడులు చేయటాన్ని నిరసిస్తూ ఈరోజు ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఇ యూ సంఘం జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు, ఎన్ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిసి రాణి ఎస్ ఎన్ ఈ ఏ సెక్రటరీ చెంగయ్య, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ సెక్రటరీ రమేష్ బాబు, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు చాంద్ బాషా పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ మాట్లాడుతూ ఒక సిజిఎం ఏకపక్షంగా 13 మంది ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ వారి ఇంక్రిమెంట్లు కట్ చేయడం సరైన కాదని దీనిపై ఉద్యోగులు జరిపే పోరాటానికి ఏఐటియుసి తమ పూర్తి సంఘీభావాన్ని తెలియజేస్తూ మీ పోరాటానికి పూర్తిగా అండదండలు అందిస్తుందని తెలిపారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై
అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కలువాయి : మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శైలజ ఆధ్వర్యంలో సోమవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై బివియన్ ఆర్. జడ్.పి హైస్కూల్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. సూపర్ జీఎస్టీ వల్ల రోజువారీ నిత్యావసర సరుకులు జీఎస్టీ లేకుండా ఇవ్వడం జరుగుతుంది అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శైలజ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చల్లా రఘురామిరెడ్డి ,గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు గడ్డం కిషోర్ రెడ్డి, హరిబాబు నాయుడు, మల్లు విజయ్ కుమార్ రెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు జి. జగదల్ నాయుడు, బిజెపి నాయకులు దండు పెంచలయ్య ,జనసేన నాయకులు గ్రంధి సురేష్ బాబు , మండల వ్యవసాయ అధికారి చల్లా కళారాణి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ డి అబ్బాస్ అలీ, ఎన్ సి సి అధికారి యన్.పెంచలపుల్లయ్య,మండల పరిషత్ సీనియర్ సహాయకులు యం.రమేష్ బాబు, జూనియర్ సహాయకులు , కె వి శ్రీనివాస్ కుమార్, ఉపాధి ఏపిఓ సునీల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : ముత్తుకూరు రోడ్డు పి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఈనెల 8వ తేదీన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఆంధ్ర చాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ చైర్మన్ వై.రంగయ్య నాయుడు పేర్కొన్నారు. జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రత్యేక అతిథులుగా జిల్లా కలెక్టర్, గౌరవ అతిథులుగా జీఎస్టీ జాయింట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ లు పాల్గొనున్నట్లు తెలిపారు. నెల్లూరు జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఈ సమావేశానికి తమ కామర్స్ తరపున సంఘీభావం ప్రకటిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ కామర్స్ సభ్యులు ఎస్వి.రమేష్ బాబు, ఎం బాల రామానాయుడు, కే.సాయికుమార్, జేవి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కాటంరెడ్డి, ప్రతాప్ కుమార్ రెడ్డిలు ఒకటే

విశాలాంధ్ర-కావలి: మాజీ ఎమ్మెల్యేలు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఒకటేనని కలిసి పనిచేస్తున్నారని కొందరు పెయిడ్ ఆర్టికల్స్‌తో వైసీపీలో విభేదాలు ఉన్నట్లు దుష్ప్రచారాలు చేయటం మంచి పద్ధతి కాదని కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అనుచరులు వైసీపీ సీనియర్ నాయకులు అనంత బాలకృష్ణం రాజు, గోసల గోపాల్ రెడ్డి, పాలవల్లి పద్మనాభరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులు హనీఫ్ ,మాధవరావు, బాబు, బాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు నెల్లూరుకు ఆర్సీఎంఎస్ ఆధ్వర్యంలో
రూపాంతరణ యాత్ర

విశాలాంధ్ర-నెల్లూరు: సేవ భావన, ఆరోగ్య అవగాహన మరియు జీవన విలువలను ప్రోత్సహిస్తూ ఆర్సీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూపాంతరణ యాత్ర" మంగళవారం నెల్లూరుకు చేరుకోనుంది. ఈ సందర్భంగా ఆర్సీఎం అధినేత మనోజ్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ ఛాబ్రా, ప్రియంకా అగర్వాల్ మాట్లాడుతూ ఆర్సీఎంలు తమ 25వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా రూపాంతరణ యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ 7న ఈ యాత్ర నెల్లూరులో జరగనుందని, స్థానిక సముదాయాలకు కొత్త జీవనోపాధి అవకాశాలను అందించడంతో పాటు, స్వయంప్రతిపత్తిని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు. అలాగే, మహిళా పారిశ్రామికవేత్తలు, యువ నాయకులు మరియు సమాజ మార్పు దారుల నిజజీవిత కథలను ప్రదర్శించనుందన్నారు. 100 రోజుల పాటు కొనసాగనున్న, 17,000 కిలోమీటర్ల దేశవ్యాప్త యాత్ర 75 నగరాలను సందర్శించి, 25 గ్రాండ్ వేడుకలను నిర్వహించ నుందన్నారు. ఈ యాత్ర "స్వస్థ" (ఆరోగ్యం), "సేవ" (సేవా భావన), మరియు "సంస్కార" (జీవన విలువలు) అనే సందేశాన్ని వ్యాప్తి చేస్తోందని, ఈ ప్రచారం ద్వారా ఆర్సీఎంలు కేవలం డైరెక్ట్ సెల్లింగ్ సంస్థ మాత్రమే కాకుండా, ప్రజలపై దృష్టి పెట్టిన, విలువల ఆధారిత ఉద్యమంగా ఎదుగుతున్నదని నిరూపిస్తోందన్నారు. నెల్లూరు నివాసితులు ఈ ప్రజా కేంద్రిత ఉద్యమం భారతదేశవ్యాప్తంగా జీవితాలను ఎలా సానుకూలంగా మారుస్తుందో ప్రత్యక్షంగా చూచి, ప్రత్యేకమైన అవకాశాలను అన్వేషించగలుగుతారన్నారు. 2000లో ప్రారంభమైనప్పటి నుండి, ఆర్సీఎంలు వేలాది విజయ కథలను నిర్మించిందని, గృహిణులు, పదవీ విరమణ పొందిన వృత్తిపరులు, యువత, మరియు మద్యం వ్యసనాన్ని జయించిన వ్యక్తులు సైతం సమగ్ర విజయాన్ని సాధించి, గౌరవంగా తమ జీవితాలను తిరిగి నిర్మించుకునేలా శక్తి కలిగించిందన్నారు. ఆర్సీఎంలు 25 ఏళ్ల ప్రయాణానికి అంకితంగా నెల్లూరులో నిర్వహించబడుతున్న ఈ మహా కార్యక్రమంలో శతాధికుల సంఖ్యలో పాల్గొనేవారు ఉండనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటలకు ఆర్సీఎం ప్రాంగేత్‌తో ప్రారంభమవుతుందని, ఇది ఆర్సీఎంలు ప్రాతిపదికా సిద్ధాంతాలను వ్యక్తపరుస్తుంది. అనంతరం శారీరక ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు యోగా సెషన్ జరుగుతుంది. 'స్వస్థ క్రాంతి'తో పాటు, ఆర్సీఎంలు చేపట్టిన అనేక ఆరోగ్య సంబంధిత చర్యలను పరిచయం చేస్తారు. పాల్గొనేవారు సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతారు, అలాగే ఆర్సీఎంలు జరిపిన ప్రభావవంతమైన ప్రయాణాన్ని వివరించే డాక్యుమెంటరీను ప్రదర్శించనున్నారన్నారు.

కోదండరామ స్వామి వారి ఆలయ పునః ప్రతిష్ఠ

విశాలాంధ్ర-కావలి: జరుగుతున్నటువంటి శ్రీ సీతా రామ లక్ష్మణ హనుమాన్ సమేత శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి చౌదరిపాలెం గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈరోజు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ మాలేపాటి సుబ్బానాయుడు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వీరితోపాటు టిడిపి జిల్లా రైతు విభాగం నాయకులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, చౌదరిపాలెం టిడిపి నాయకులు గోరంట్ల రాంబాబు, పోకూరు రాంబాబు అత్యధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే కి నాలుగు అర్జీలు

విశాలాంధ్ర- కలువాయి: కలువాయి తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే లో నాలుగు అర్జీలు వచ్చినట్లు వాటిలో మూడు ఆక్రమిత భూములకు పట్టాలు ఇవ్వమని , పేరు మార్పు కొరకు , అర్జీలు వచ్చినట్లు ఇన్చార్జి తాసిల్దార్ డి. వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలో ఎటువంటి రెవెన్యూ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు.

బిలకూట క్షేత్రంలో నేడు పౌర్ణమి గరుడసేవ



విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బిలకూట క్షేత్రంలో నేడు స్వామివారికి పౌర్ణమి గరుడసేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపాడు. ఆగమ శాస్త్రానుసారం తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగా బిట్రగుంటలో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. మంగళవారం నిర్వహించే విశేష పూజలకు సాంబాయ పాలానికి చెందిన బాలాజీ రెడ్డి త్రివేణి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించనున్నారు. స్వామి వారి గరుడసేవ మహోత్సవంలో విశేషంగా భక్తులు పాల్గొనిస్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఈవో కోరారు.

వివోఏలతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-కలువాయి :కలువాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం వెలుగు ఏపీఎం రవి, శ్రీనిధి ఏ జి ఎం కామాక్షయ్య ఆధ్వర్యంలో వివోఏ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా శ్రీనిధి రికవరీ , మొబైల్ బుక్ కీపింగ్, లోకాస్ యాప్ లపై సమీక్షించినట్లు ఏపీఎం రవి తెలిపారు. వివో ఏ లకు బయోమెట్రిక్ మిషన్లను అందజేశారు . పశువులకు, గొర్రెలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని వెటర్నరి డాక్టర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిసిలు, వెటర్నటి సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర అవార్డ్స్‌లో కావలి పురపాలక సంఘం ఎన్నిక

విశాలాంధ్ర-కావలి: నెల్లూరు జిల్లాలో స్వచ్ఛ మున్సిపాలిటీగా కావలి పురపాలక సంఘం ఎన్నిక అవ్వడం జరిగింది. కలెక్టర్ కావలి నియోజక వర్గ శాసన సభ్యులైన దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చేతుల మీదుగా కమీషనర్ జి శ్రావణ్ కుమార్ స్వచ్ఛ అవార్డు స్వీకరించటం జరిగింది. కావలి పురపాలక స్వచ్ఛ వారియర్స్‌గా (పారిశుధ్య కార్మికులు) మర్లపాటి భూపతి గుంజి అంకయ్య వారలు అవార్డులు పొందడం జరిగింది. సదరు కార్యక్రమములో యండి బషీర్ మరియు . డి.వి. నాగేశ్వరావు శానిటరి ఇన్స్ పెక్టర్లు పాల్గొనడం జరిగినది.

మండల స్థాయి ఎస్‌జిహెచ్ క్రీడా ఎంపికలు

విశాలాంధ్ర కలువాయి : కలువాయి మండల స్థాయి ఎస్ జి హెచ్(స్కూల్ గేమ్ ఫెడరేషన్) క్రీడా ఎంపికలు 8న బివి ఎన్ ఆర్ జడ్పీ హైస్కూల్ గ్రౌండ్ నందు ఉదయం 10 గంటలకు నిర్వహించినట్లు ఎంఈఓ పద్మభూషణ్, ప్రధానోపాధ్యాయుడు అబ్బాస్ అలీ తెలిపారు. ముఖ్యంగా అథ్లెటిక్స్, ఖో ఖో, కబాడ్డి,వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, యోగ, చెస్ మీద పోటీలు జరుగుతాయని అన్నారు. ముఖ్యంగా అండర్ 14, అండర్ 17 కింద బాల బాలికలను ఎంపిక చేయనునట్లు తెలిపారు. వివరాలకు ఎస్ ఏ పి ఈ రాజా, 9949265047 సంప్రదించాలని చెప్పారు. జడ్పీ హైస్కూల్లో ఎంపికైన క్రీడాకారులు ఆత్మకూరు డివిజన్ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

హక్కులపై ప్రజలు అవగాహన

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: ప్రజలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. ఏపీ హైకోర్టులోని సీనియర్ న్యాయవాది, మాజీ ఏపీఎస్ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు పి.గోవిందరాజులును ఆత్మీయ పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులు అని తెలిపారు. హక్కులకి భంగం కలిగినట్లయితే పౌరులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి చట్ట ప్రకారం పౌరులు రక్షణ పొందవచ్చు అని తెలిపారు. హక్కులపై ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కోరారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు: కలెక్టర్

నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులను అరికట్టేందుకు ప్రత్యేక అంతర్గత తనిఖీ బృందాలు

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: జిల్లాలో నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులను పూర్తిగా అరికట్టేందుకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అంతర్గత తనిఖీ బృందాలను నియమించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సంబంధించి నకిలీ విత్తనాలు, ఎరువులు, అక్రమ యూరియా నిల్వలపై ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఈ సమస్యలపై ఫిర్యాదులు ఉన్నట్లయితే అన్నదాతలు వెంటనే జిల్లా వ్యవసాయ శాఖ టోల్‌ఫ్రీ నంబర్ 83310 57285 కుఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు. జిల్లాలో కల్తీ విత్తనాలు, అక్రమ యూరియా నిల్వలపై ప్రత్యేక బృందాలు తనిఖీలను ముమ్మరం చేసినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రత్యేక బృందాలు క్రమపద్ధతిలో డీలర్లు, గోదాములు, స్టాక్ పాయింట్లలో యూరియా సరఫరా, నిల్వలు, వినియోగంపై సమగ్ర స్టాక్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలకు అక్రమ రవాణా, అనధికార వినియోగాన్ని అరికట్టడం, క్రమం తప్పకుండా ఫీల్డ్ స్థాయి తనిఖీలు చేయడం, వ్యవసాయ అధికారులను సమన్వయం చేస్తూ పర్యవేక్షణ చేయడం ఈ ప్రత్యేక బృందాలను ప్రధాన లక్ష్యంగా ఆయన చెప్పారు. జిల్లాలోని రైతులకు సమయానుకూలంగా నాణ్యమైన ఎరువులు అందేలా ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పారు. యూరియా దుర్వినియోగం మాత్రమే కాకుండా, ఎరువులు, పురుగుమందులు, విత్తనాలలో కల్తీ లేదా అవకతవకలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్ల హెచ్చరించారు. ఉల్లంఘనలకు పాల్పడిన డీలర్ల లైసెన్సులు రద్దు చేయడం, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆ ప్రకటనలో కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

భ్రూణ హత్యలను నివారించాలి: ఆర్డీవో

విశాలాంధ్ర-కావలి: సమాజంలో భ్రూణ హత్యలు నివారించి ఆడ మగ శిశువుల మధ్య వివక్షతను విడనాడాలి అని కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వంశీకృష్ణ పేర్కొన్నారు .బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆర్డిఓ చాంబర్లో లింగ నిర్ధారణ నిషేధిత చట్టం కావలి డివిజన్ సలహా కమిటీ జరిగింది .ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆర్డిఓ మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పడావో ఆడపిల్లలను చదివిద్దాం రక్షిద్దాం దీని కొరకు సమాజంలోని అందరూ కృషి చేయాలని తెలియపరచడం జరిగింది .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ .బ్రిజిత ,సిడిపిఓ సౌజన్య, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. అనూష, రెండవ పట్టణ ఎస్ ఐ భాష తదితరులు పాల్గొన్నారు.

మూడవరోజు జిల్లాలో చేనేత సంఘం అధ్యయన యాత్ర

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం అధ్యయన యాత్రలో భాగంగా సోమవారం ఆత్మకూరు నియోజక వర్గం లోని హసనాపురం గ్రామంలో యాత్ర కొనసాగింది ఆ గ్రామంలోని చేనేత కార్మికుల్ని రాష్ట్ర చేనేత కార్మిక సంఘం నాయకులు కలిసి వాళ్ళ యొక్క కష్టాలను తెలుసుకొని చలించి పోవడం జరిగింది ఒక రోజంతా ఇద్దరు కష్టపడితే 400 రూపాయలు కూడా కూలి రావడం లేదు దీనివలన వాళ్ళ పిల్లలను చదివించడానికి సంసారానికి చాలా కష్టమైపోతున్నది ఇదే ఊర్లో బత్తూరు మాధవి అనే చేనేత కార్మికురాలికి భర్త చనిపోయి రెండు సంవత్సరాలు అయితే వితంతు పెన్షన్ రాలేదని ఆవేదన వ్యక్తం చేసింది ఆమె మాటకి రాష్ట్ర నాయకులు హామీ ఇవ్వడం జరిగింది దీనిమీద న్యాయ పోరాటం చేసి పెన్షన్ వచ్చేదానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము వస్త్ర ఉత్పత్తులపై ఉన్నటువంటి 11 రకాల రిజర్వేషన్స్ అతన్ని కఠినంగా అమలుపరిచి చేనేత కార్మికుల యొక్క హక్కులను కాపాడాలని అట్లాగే వస్త్ర ఉత్పత్తులపై ఉన్నటువంటి జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని మరియు జాతీయ చేనేత దినోత్సవం రోజు చేనేత కార్మికులకు 2 యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తామని ప్రకటించడం జరిగినది ఈ ఈ డిమాండ్స్ ని వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు పముజుల హరి రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ జిల్లా చేనేత నాయకులు ఆకురాతి లక్ష్మీకాంతం, హసనాపురం చేనేత నాయకులు వెంకటేశ్వర్లు, చౌడయ్య, హరిబాబు కలికిరి సునీల్, కలికిరి మనోహర్ తదితర చేనేత నాయకులు పాల్గొనడం జరిగింది.

వివిఎస్‌యూ విద్యార్థికి రాష్ట్రపతిచే

ఎన్ఎస్ఎస్ ఉత్తమ వాలంటీర్ అవార్డు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : విక్రమసింహపురి విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఎం. పృథ్వీరాజ్ సామాజిక సేవలో చేసిన విశిష్ట కృషికి గాను ఎన్ఎస్ఎస్ జాతీయ ఉత్తమ వాలంటీర్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును సోమ వారంన్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయనకు ప్రదానం చేశారు. ఈ వేడుకలో కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడాశాఖ ఉన్నతాధి కారులు, వివిధ రాష్ట్రాల ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు. వివిఎస్ యూ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయానికి ఇది గర్వకారణం. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవలో అంకితభావాన్ని చూపడం విశేషం. పృథ్వీరాజ్ సాధించిన ఈ జాతీయ అవార్డు ఇతర యువతకు ప్రేరణగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. వి.ఎస్.యూ రిజిస్ట్రార్ డా. కే. సునీత మాట్లాడుతూ, "పృథ్వీరాజ్ సాధిం చిన ఈ జాతీయ స్థాయి గౌరవం వి.ఎస్.యూ ప్రతిష్ఠను పెంచింది. విద్యార్థులు విద్యా ప్రగతితో పాటు సామాజిక బాధ్యతల పట్ల చూపుతున్న నిబద్ధత విశ్వవిద్యాలయానికి గర్వకారణం. పృథ్వీరాజ్ వంటి యువతే సమాజానికి ఆదర్శం" అని అభినందించారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డా. సిహెచ్. విజయ మాట్లాడుతూ, "మా కళాశాల విద్యార్థి పృథ్వీరాజ్ జాతీయ స్థాయిలో యన్ ఎస్ ఎస్ ఉత్తమ వాలంటీర్ అవార్డును అందుకోవడం గర్వకారణం. ఈ విజయంతో మా కళాశాల ప్రతిష్ఠ మరింత పెరిగింది. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవలోనూ అగ్రగాములు కావాలని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాము" అని తెలిపారు. యన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. ఉదయ శంకర్ అల్లం మాట్లాడుతూ, "పృథ్వీరాజ్ పర్యావ రణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, అవగాహన కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన కృషి ఎన్ఎస్ఎస్ యూనిట్ల ప్రతిష్ఠను జాతీయ స్థాయికి తీసుకెళ్లింది" అని ప్రశంసించారు. జాతీయ అవార్డును స్వీకరించిన అనంతరం శ్రీ ఎం. పృథ్వీరాజ్ మాట్లాడుతూ, "ఈ అవార్డు నాకు మాత్రమే కాకుండా మా వి.ఎస్.యూ యన్ ఎస్ ఎస్ యూనిట్ మొత్తానికి దక్కిన గౌరవం. సమాజ సేవలో మరింత కృషి చేస్తూ, గ్రామీణాభివృద్ధి మరియు యువత శ్రేయస్సు కోసం పనిచేస్తాను" అని తెలిపారు.ఈ సందర్భంగా విశ్వవి ద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది యన్ ఎస్ ఎస్ వాలంటీర్లు యన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ లు అతనికి అభినందనలు తెలిపారు.